
ప్రజాశక్తి
మంగళవారం 15 నవంబర్ 2022
5
పార్వతీపురం మన్యం





జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, జెసి, డిఆర్‌ఒ

18న జాబ్ మేళా

కలెక్టరేట్ : జియ్యమ్మవలస మండలం చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 18న ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టర్ ను విడుదల చేశారు. కార్యక్రమంలో జెసి ఒ.ఆనంద్, ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, డిఆర్ఒ జె.వెంకట రావు, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా మేనేజర్ వి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై పోక్సో కేసు

- కలెక్టరేట్ వద్ద ప్రజాసంఘాల ధర్నాతో స్పందించిన కలెక్టర్
- హెచ్‌ఎంపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ
- ఫలించిన విద్యార్థుల, ప్రజా సంఘాల పోరాటం

ప్రజాశక్తి - కలెక్టరేట్

సాలూరు మండలం కురుకుట్టి ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం టి.కృష్ణారావును సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని కోరుతూ విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, గిరిజన సంక్షేమ సంఘం, యువజన సంఘం, గిరిజన విద్యార్థి సంఘం, ఐద్వా, ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాకు స్పందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్ కృష్ణారావుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని ఈరోజే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. దీనిపై నాయకులు కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కురుకుట్టి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలపై ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులకు రాతపూర్వకంగా తెలిపారని, ఈ విషయంపై ఉన్నత అధికారులకు తెలియపర్చారన్నారు. అనంతరం హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ, గిరిజన సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేశాయన్నారు. ఎట్టకేలకు స్పందించిన నవంబర్ 5న మహిళా అధికారులతో విచారణ కమిటీ విద్యార్థులకు విచారణ చేపట్టిందన్నారు. ఈ విచారణలో విద్యార్థులంతా వాస్తవాలు తెలపడంతో కృష్ణారావుపై కలెక్టర్ పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారని, ఇది విద్యార్థుల ఆత్మగౌరవ పోరాటానికి నిదర్శనమని అన్నారు. ఈ సంఘటన నుంచి హెచ్‌ఎం కృష్ణారావును తప్పించడానికి ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆఖరుకు విద్యార్థుల పోరాటమే గెలుపొందని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.తవిటి నాయుడు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్‌కుమార్, అధ్యక్షులు టి.సాయిబాబు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సిహెచ్ సీతారాం, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు ఎం గిరిధర్, ఐద్వా జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీదేవి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు దుర్గా, గిరిజన యువజన సంఘం నాయకులు కె.చిన్నారావు, రైతు కూలీ సంఘం నాయకులు బొత్స సత్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంపై చర్యలకు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రాథమిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు

నేర సమీక్షలో డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రాథమిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, జిల్లాలో నమోదైన కేసులు, నేరాల నియంత్రణకు పోలీసుశాఖ చేపట్టిన చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కోర్టుల్లో అభియోగ పత్రాలను సకాలంలో దాఖలు చేసి, త్వరితగతినప్రాసిక్యూషను పూర్తయి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న హాట్ స్పాట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగు, బీట్లును, గస్తీని పెంచాలన్నారు. బ్యాంకులు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే సంస్థలు, తాళాలు వేసే ఉన్న ఇండ్లపై నిఘా పెట్టేందుకు డే బీట్లు వేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంరక్షణ పోలీసుల సహకారంతో క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ఆధార్ కొత్త తరహా నేరాలు జరుగుతు న్నాయని, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాల న్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది లోక్ అదాలత్ ద్వారా 2,200 పైబడి కేసులను రాజీ చేయడం ద్వారా 40శాతం కేసులను దర్యాప్తు దశలోనే డిస్పోజ్ చేసిన జిల్లా పోలీసులను రాష్ట్ర డిజిపి అభినందించారు. రవి జ్యూవలరీ షాపులోజరిగిన చోరీని 24గంటల వ్యవధిలోనే చేధించడంలో పోలీసులు ప్రతిభను డిజిపి అభినందించారు. ఈ కేసులోప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులను అందజేసేందుకు చర్యలు చేపట్టాలని ఎస్‌పిని ఆదేశించారు. అనంతరం శాంతిభద్రతల అదనపు డిజి రవిశంకర్ అయ్యన్నార్, విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎస్. హరికృష్ణ మొక్కలు నాటారు. సమావేశంలో సమావేశంలో ఎస్‌పి ఎం. దీపిక, ఎస్‌ఇబి ఎఎస్‌పి ఎన్.శ్రీదేవీరావు, ఎఆర్ ఎఎస్‌పి ఎం.ఎం.సోల్మన్, డిఎస్‌పిలు, పలువురు సిఐలు, ఆర్‌ఎస్‌ఐలు, ఎస్‌ఐలు, పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో చెత్తాచెదారంపై డిఎంకు సూచనలు ఇస్తున్న సబ్‌కలెక్టర్

జగనన్న లేఅవుట్‌ను సబ్ కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - పాలకొండ

నగర పంచాయతీకి సంబంధించి లుంబూరు గ్రామ సమీపాన గల జగనన్న లే అవుట్ ను సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ సోమవారం సందర్శించారు. ఇంటర్నల్ రోడ్లను పరిశీలించారు. రోడ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు పూర్తయితే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ సామాగ్రి రవాణా చేసుకున్నందుకు వీలుంటుందని అన్నారు. ఈయన వెంట హౌసింగ్ డిఇ రమేష్, ఎఇ మాధవరావు ఇతర సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్యం నిర్వహణపై అసంతృప్తి

నగర పంచాయితీలో అపారిశుధ్యం తాండవిస్తుండడంతో సబ్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర పంచాయతీలో పలు ప్రదేశాలను సందర్శించి పారిశుధ్యం నిర్వహణపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. కాలువలు శుభ్రంగా లేకపోవడం, రోడ్లపై చెత్తాచెదారం ఉండడంతో సబ్ కలెక్టర్ పారిశుధ్య కార్మికుల పనితీరు బాగోలేదని పనితీరు మార్చుకోవాలని ఆదేశించారు. స్థానిక కాంప్లెక్స్ అవరణం, నాగ వంశపు వీధి వద్ద పేరుకుపోయిన అపారిశుధ్యాన్ని తొలగించాలన్నారు.

16, 17తేదీల్లో ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్

ప్రజాశక్తి-విజయనగరం

ఈనెల 16, 17 తేదీల్లో నగరంలోని ఎంఆర్ఎజిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్ ఫెస్ట్-2022 నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఆశారమణి తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. విద్యార్థుల్లో ఆవిష్కరణలసంస్కృతిని మెరుగుకు, సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొనే అలవాటును ప్రోత్సహించడానికి సాంకేతిక విద్యాశాఖ ఈ ఫెస్ట్‌ను నిర్వహిస్తోంద`న్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని 22 ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 220 మంది పాల్గొంటున్నారని, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో 54 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారని వివరించారు. ఈ ప్రదర్శనల్లో ఉత్తమ మోడల్‌లను ఎంపికచేసి నగదు బహుమతిగా మొదటి ప్రాజెక్టుకు రూ.25వేలు, 2వ ప్రాజెక్టుకు రూ.10వేలు బహుమతి అందజేస్తున్నట్టు పేర్కొన్నారు.

లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం పండించిన ప్రతి రైతు నుంచి లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయశాఖ పత్యేక ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. సోమవారం ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లుపై కమిషనర్ అనిల్ కుమార్, మేనేజింగు డైరెక్టరు వీరపాండ్యన్‌తో కలిసి కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లు, మార్కెటింగు, వ్యవసాయశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశం అనంతరం జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ సిబ్బందికి శిక్షణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తి చేసి, సేకరణ కార్యక్రమం ముగిసే వరకు రోజువారీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గన్నీ బ్యాగులు రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి ఒ.ఆనంద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులనాయక్, వ్యవసాయశాఖ జెడి కె.రాబర్ట్‌పాల్, జిల్లా సరఫరా అధికారి కెవిఎల్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు.

వికలాంగులు రుణాలకు సంప్రదించాలి

వికలాంగులు రుణాలకు సంప్రదించాలని జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి వికలాంగుల రుణాల లబ్ధిదారులతో సోమ వారం ముఖాముఖి నిర్వహించారు. 15మంది లబ్ధిదారులకు రూ.35 లక్షలు విడుదల చేయాల్సి ఉందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దివ్యాంగులు శాఖకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ , గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సూర్య నారాయణ, దివ్యాంగుల శాఖ సిబ్బంది మధుసూధన్, వర్మ పాల్గొన్నారు.



పెట్రోలు నిల్వను పరిశీలిస్తున్న జిసిసి డిఎం మహేంద్రకుమార్

పెట్రోల్ బంక్‌ను పరిశీలించిన జిసిసి డిఎం

గుమ్మలక్ష్మీపురం : గిరిజన సహకార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, పి.ఆమిటి, కె.శివడ రైతు భరోసా కేంద్రాలను పార్వతీపురం జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకులో ఉన్న పెట్రోల్, డీజిల్ స్టాక్ నిల్వలు పరిశీలించారు. ఆర్‌బికెల్లో గన్నీళ్లు తదితర సామాగ్రి, ఇతర రికార్డులను పరిశీలించారు. పరిశీలనలో వచ్చిన సమాచారాన్ని కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. అనంతరం గుమ్మలక్ష్మీపురంలో కొత్తగా నిర్మిస్తున్న జిసిసి నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి సిబ్బంది విధులకు ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. ఆయన వెంట గుమ్మలక్ష్మీపురం జిసిసి మేనేజర్ కృష్ణ ప్రసాద్, అకౌంట్ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - సాలూరురూరల్

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మండలంలోని మామిడిపల్లి సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్రీదేవికి వినతిని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు వివిధ రకాలైన సేవలు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో కనీసం మంచినీళ్ళు, మరుగు దొడ్డి, విద్యుత్ సదుపాయం లేవని, గర్భిణీలు, బాలింతలు కూర్చోడానికి బల్లలు కూడా లేవని అన్నారు. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం లేవని, కొన్నింటికి విద్యుత్ ఉన్నా బిల్లులు చెల్లించడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అమలు చేస్తున్నా మెనూ ప్రకారం నిధులు మంజూరు చేయడం లేదని, సరుకులను కూడా నాణ్యమైనవి ఇవ్వడంలేదని అన్నారు. దీనికితోడు పనిభా రం పెంచిందని, జీతాలను కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మెనూఛార్జీలు పెంచాలని, నూతన విద్యా విధానం ను రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుట్ అమలు చేయాలని,సంక్షేమ పథకాలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ వేధింపులు కారణంగా తొలగించిన అంగన్వాడీ కార్యకర్తలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నారాయ ణమ్మ, కుమారి, జానకి, ధనలక్ష్మి, గంగ, త్రినాధమ్మ ,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పాచిపెంట : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి.ప్రభావతి, కె.ఈశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీల రాజకీయ వేధింపులు మానుకోవాలని, వేతనాలు సక్రమంగా చెల్లించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సిగ్నల్స్ సక్రమంగా పని చేయకపోవడంతో ఎంత కష్టపడినా యాప్‌లు పనిచేయకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున పాతపద్ధతిలోనే అందరికీ రేషన్, పిల్లలకు కావాల్సిన అన్ని రకాల మెటీరియల్‌ను అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పార్వతీ ఆధ్వర్యంలో నర్సిపురం గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, లబ్ధిదారులకు ఇచ్చే పోషకాహార క్వాంటిటీ పెంచాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని వినతిని అందజేశారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకులు పార్వతీ, గౌరీమణి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు జి.వెంకటరమణ, ఇందిర, జయలక్ష్మి, సుందరమ్మ, దేవి, వరలక్ష్మి, భవాని, విజయ పాల్గొన్నారు.



పాచిపెంట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

పుస్తక పఠనం... మార్పునకు నాంది

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పుస్తక పఠనం జీవితం మార్పుకు నాంది అని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ అన్నారు. పుస్తక పఠనంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజీ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తకం చదవాలని, దాని వల్ల పరిజ్ఞానం మెరుగుపడుతుందని సూచించారు. చదవడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు విషయ పరిజ్ఞానం కూడా పెరుగుతుందన్నారు. చదవాలనే ఆలోచన ఉండాలి, పై స్థాయికి వెళ్లాలనే లక్ష్యం పెట్టుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. మనకి కావాల్సిన ప్రతీ పుస్తకం గ్రంథాలయాల్లో ఉంటాయని వాటిని మన మేదస్సును పదును పెట్టుకునేలా ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డా.బి.శాంతి కుమారి, డిపిఆర్ఒ లోచర్ల రమేష్, రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షులు కె.శివకేశవరావు, కార్యదర్శి చొక్కాపు శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ కార్యదర్శి నల్లా బాలకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట : స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాలను సర్పంచ్ బండారు రాగ లత జ్యోతి ప్రారంభించారు. అనంతరం చిల్డ్రన్స్ డే సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు బలిజిపేట పురవీధులలో ర్యాలీలు నిర్వహించి విద్య, ప్రాధాన్యత గ్రంథాలయాల ప్రాధాన్యత చిల్డ్రన్స్ డే ప్రాధాన్యత తదితర అంశాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ నిర్వహకులు కె.శ్యామల, ఉపాధ్యాయులు దేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: స్థానిక బ్రాంచి కార్యాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో స్థానిక సర్పంచి గౌరీశంకరరావు మాట్లాడారు. కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి గిరిబాబు, ఉప సర్పంచ్ కిషోర్, గ్రంథాలయ నిర్వహణ అధికారిని దొనక సుకన్య తదితరులు ఉన్నారు.

భామిని : స్థానిక గ్రంథాలయంలో లైబ్రయిన్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలను ఎంపిడిఒ జి.కృష్ణారావు ప్రారంభించారు. విద్యార్థులు విజ్ఞాన అభివృద్ధికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకటరావు, ఎంపిటిసి బిడ్డిక తులసి, బిడ్డిక విష్ణు, ఉపాధ్యాయులు శ్రీరామ్, సన్యాసిరావు, బి.మురళి విద్యార్థులు పాల్గొన్నారు.

వీరఘట్టం : స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట : స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎంపిడిఒ లక్ష్మీకాంత్, ఎఎస్‌ఐ ఎం.నాయుడు, ఎంపిటిసి సభ్యులు డి.ఏడుకొండలు, డోల బాబ్జి, గణపతి మాస్టారు, కృష్ణాజీ మాస్టారు, రమేష్ మాస్టారు, బ్రాంచి లైబ్రేరియన్ కె.ఉదయ్ భాస్కర్ తదితరలు పాల్గొన్నారు. విద్యార్థులతో దేశ నాయకుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సీతానగరం : స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంఇఒ జి.సూర్యదేముడు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. నెహ్రూ తన బాల్యాన్ని గ్రంథాలయాలతోనే తెలుసుకొని విజ్ఞావంతులయ్యారన్నారు. పిల్లలకు నవంబర్ 14న బాలల దినోత్సవం గ్రంథాలయ వారోత్సవాల్లోగా మార్చుకున్నారన్నారు. పెదబోగిల సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ మాట్లాడుతూ పిల్లలు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఇఒ జి.వెంకట్రావు, హైస్కూల్ హెచ్‌ఎం ఈ ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు రామారావు, శంకర్రావు గ్రంథాలయ అధికారి ఎస్.వెంకట్రావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కృష్ణాజీ





సీతానగరం, భామిని శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాలను ప్రారంభిస్తున్న అధికారులు



బాలసాహిత్య నిలయానికి పుస్తకాలు అందజేస్తున్న మంచి పుస్తకం ప్రచురణకర్త కొసరాజు

బాల సాహిత్య నిలయానికి పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సోమవారం స్థానిక శ్రీ సత్య హిందీ భవన్‌లో గల మంచిపల్లి బాలసాహిత్య నిలయానికి హైదరాబాదుకు చెందిన మంచిపుస్తకం ప్రచురణ కర్త కొసరాజు సురేష్ సుమారు 150 బాల సాహిత్య పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురంలో గత బాలల దినోత్సవం రోజున ప్రారంభింభమైన ఈ బాల సాహిత్య నిలయం బాలల గ్రంథాలయం ఇంతెంతయి వటుడింతై తానంతై అన్న చందనంగా ఎదుగుతూ బాలలకు, విద్యార్థులకు, బాల సాహిత్యం పై పరిశోధన చేస్తున్న పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన సాహితీ లహరి వ్యవస్థాపక అధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు ను అభినందించారు. వీరితో పాటు అనేక మంది బాలసాహిత్య వేత్తలు పాల్గొని వారి రచనలను, వారి వద్ద బాల సాహిత్యం పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. కార్యక్రమంలో విశాఖకు చెందిన బాలబాట మాస పత్రిక సంపాదకులు కెఎస్‌వి రమణమ్మ, శ్రీకాకుళానికి చెందిన కవిత నిలయం వ్యవస్థాపకులు ఈ వేమన, రాజాం రచయితల వేదిక కార్యదర్శి కుదమ తిరుమలరావు సాలూరుకు చెందిన బాల సాహిత్యవేత్త వంగర దాలినాయుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం గ్రహీత బెలగాం భీమేశ్వరరావు, వారి రచనలు, బాల సాహిత్యానికి సంబంధించి పుస్తకాలను మంచిపల్లి బాలసాహిత్య నిలయానికి అందజేశారు. వీరికి బాల సాహిత్య నిలయం వ్యవస్థాపక అధ్యక్షులు మంచిపల్లి పార్థసారథి బాలలదినోత్సవం, గ్రంథాల వారోత్సవ సందర్భంగా తమ బాల సాహిత్య నిలయాన్ని సందర్శించి వారి అభిప్రాయాన్ని, సూచనలు తెలియజేసినందుకు వారి పుస్తకాలను అందజేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.


పిఒకు వినతిని అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

విద్యుత్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలి

సీతంపేట : గిరిజనుల విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయని, ఈ సమస్యలను పరిష్కరించాలని ఏపి గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం.తిరుపతిరావు, బి.అప్పారావు స్పందనలో వినతి పత్రం సమర్పించారు. ఈ స్పందన కార్యక్రమం సోమవారం ఐటిడిఎ పిఒ బి.నవ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ఇప్పటికి గిరిజనులకు ఉచిత బిల్లులు ఉన్నప్పటికీ సుమారు 30మంది వరకు అధిక బిల్లులు వచ్చినప్పటికీ చెల్లించారని తెలిపారు. మొగదారగూడ, కొండాడకు చెందిన భాగ్యన్న సవర రాజు, సవర సీతకు అధిక బిల్లులు వచ్చాయన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ హిరమండలం మండలం సాస్తుర్లపేట స్థల సమస్య పరిష్కరించాలన్నారు. పెద్దగూడకు రహదారి సమస్య పరిష్కరించాలన్నారు. జల్లాడకు చెందిన ఆరిక లక్ష్మయ్య పవర్ టెల్లర్ మంజూరు చేయాలని విన్నవించారు. మానాపురానికి చెందిన బిడ్డిక ప్రేమ్‌కుమార్ సివిల్స్ కోచింగ్ కొరకు ఆర్థిక సహాయం ఇప్పించాలని కోరారు. మండ గ్రామానికి చెందిన సవర జగదీశ్వర మృతి దేహాన్ని తీసుకురావడానికి రవాణా ఛార్జీ ఇప్పించాలని విన్నవించారు. స్పందన కార్యక్రమంలో 40 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఎపిడిలు నారాయణరావు, శ్రీహరి, సిడిపిఒ రంగ లక్ష్మి, ఎఇలు వెంకటేష్, సూపరింటెండెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కులు పంపిణీ

సీతంపేట : సెర్ప్ సంస్థలో ఉద్యోగులుగా పనిచేసి సర్వీస్ కాలంలో మరణించిన ఉద్యోగుల నామినీలకు బీమా చెక్కులను ఐటిడిఎ పిఒ బి.నవ్య సోమవారం అందజేశారు. భామిని, మెలియపుట్టి, మందస మండల మహిళా సమాఖ్యల్లో ఉద్యోగులుగా పనిచేసిన హారతి, ఢిల్లీశ్వరరావు, జన్ని బాలయ్య ఇటీవల మరణించారు. మరణించిన ఉద్యోగుల నామినీలకు అభయ గ్రూప్ బీమా సంస్థ నుంచి ఒక్కొక్కరికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైకెపి ఎపిడి బి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.


బాలికకు ఆర్థికసాయం అందజేస్తున్న నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు సంజీవరావు

చిన్నారికి ఆర్థిక సాయం

బలిజిపేట : మండలంలోని పెదపెంకికి చెందిన లివర్ స్పైయిన్ వ్యాధితో బాధపడుతున్న ప్రవల్లిక వైద్య ఖర్చుల నిమిత్తం నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఈర్ల సంజీవ్ నాయుడు దాతలు నుంచి సేకరించిన రూ.43,800 ఆ పాప తండ్రికి సోమవారం అందజేశారు. మానవతా దృక్పథంతో సహాయం అందజేసిన దాతలకు సంజీవనాయుడు ఆ పాప కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

భద్రతకు భరోసా దిశ యాప్

పాలకొండ రూరల్ : బాలికల భద్రతకు భరోసాగా నిలిచే దిశ యాప్‌ను ప్రతి విద్యార్థి డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై బి.రేవతి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు దిశ యాప్ పై అవగాహన కల్పించారు. అమ్మాయిల భద్రతకు ఈ యాప్ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రయాణ సమయంలో, వినియోగదారు కదలికను ట్రాక్ చేయడానికి ఈ యాప్ ద్వారా ఇచ్చిన సమాచారం ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. స్త్రీల భద్రతను కట్టుదిట్టం చేసేందుకు యాప్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, విజయగౌరి, ముద్దులు, సింహాచలం, లావణ్య, ధనలక్ష్మి, కృష్ణవేణి, రుక్సానా బేగం, పుష్పనాథం, ప్రతాప్, శ్రీను, దావూద్ తదితరులు పాల్గొన్నారు.


గొయ్యిగూడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కళావతి


గిరిజన గ్రామాల్లో గడపగడపకు...

సీతంపేట : మండలంలోని సోమగండి గ్రామ సచివాలయ పరిధిలో గల సోమగండి, జోగినాయుడుగూడ, గొయ్యిగూడ, ఎర్రకుర్రాగూడ, రాజన్నగూడ, అక్కన్నగూడ, బుడ్డయగూడ, కొత్తగూడ, దీదీగూడ, కంబగూడ, మెట్టుగూడ, చిన్నమెట్టుగూడ గ్రామాల్లో సోమవారం పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి ఆధ్వర్యంలో గడప గడపకు - మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్తంభాన్ని సరి చేశారు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

మక్కువ : మండలంలోని మక్కువ- చెముడు రహదారి మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని సోమవారం విద్యుత్‌శాఖ అధికారి కాంతారావు సిబ్బందితో వెళ్లి సోమవారం సరి చేశారు. సోమవారం ప్రజాశక్తిలో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికన వార్త వెలుడిన విషయం విధితమే. దీనికి స్పందించిన అధికారులు విద్యుత్ స్తంభాన్ని సరిచేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు



విద్యుత్ స్తంభాన్ని సరి చేస్తున్న సిబ్బంది

స్పందన కు 90 దరఖాస్తులు

కలెక్టరేట్ : స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఒ.ఆనంద్, ఐటిడిఎ పిఒ పి.విష్ణు చరణ్, డిఆర్ఒ జె.వెంకటరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 90 దరఖాస్తులు స్పందనలో అందాయి.

బాధితులకు సహాయం

పాలకొండ : మండలంలోని బుక్కూరులో ఈ నెల 12న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పొట్నూరు పార్వతమ్మ కుటుంబానికి బుక్కూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది రూ.3,500 రూపాయల ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యాన్ని సోమవారం అందజేశారు.


బాధితులకు సాయం చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది

మరపురాని అనుభూతుల వరం బాల్యం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

బాల్యం మరుపురాని అనుభూతుల వరమని ఐసిడిఎస్ పీడీ జి.వరహాలు అన్నారు. జాతీయ బాలల దినోత్సవంతో పాటు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల రక్షణ విభాగం, ఐఆర్‌పిడబ్ల్యుఎ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం ఆయనకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటున్నామన్నారు. సిడబ్ల్యుఎస్ సభ్యులు పట్నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని బాల్యం నుంచి చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపుల పట్ల జాగ్రతగా ఉండాలని సూచించారు. ఐఆర్‌పిడబ్ల్యుఎ సంస్థ డైరెక్టర్ ప్రకాష్ పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌పిడబ్ల్యుఎ సంస్థ ప్రతినిధులు ఎం.ప్రసన్నకుమారి, ఎస్ సత్యనారాయణ, వినీత్ , గణేష్ , దయామని తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని నిడగల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బాలలదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పాఠశాలలో విద్యార్థులకు ఆటల, వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరడాన శివున్నాయుడు, పాఠశాల చైర్మన్ వెన్నెల తిరుపతిరావు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాలకొండ : బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గణేష్ బాబు ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవ ఆవశ్యకతను, గ్రంథాలయాల వల్ల ప్రజలకు ఎంత విజ్ఞానం కలుగుతుందో అన్న అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు నూతలపాటి భరత భూషణ్ రాజు, మండల సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు తిర్లంగి ఉపేంద్ర కుమార్,13వ మున్సిపల్ కౌన్సిలర్ భాసూరు కాంతారావు, సచివాలయం సిబ్బంది ఝాన్సీ, గ్రంథాలయ సహాయకుడు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.పట్టణంలోని వెంకంపేట ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం జి.పరాంకుశంనాయుడు ఆధ్వర్యాన బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, నాగమణి, శ్రీదేవి, కమలాకుమారి, శారదావాణి, రమా, పేరెంట్స్ కమిటీ సభ్యుడు కేవీ రమణ పాల్గొన్నారు.

పాచిపెంట : బాలల దినోత్సవం సందర్భంగా మండలంలో మోసూరు, పాంచాలి, పనుకువలస, తిట్టేడువలస, పాచిపెంట పలు అంగన్వాడీ కేంద్రాల్లో పలు పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురంలోని సరస్వతి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్విన్‌పేట సిఐ సత్యనారాయణ నేటి రోజుల్లో చదువుకు ఉన్న ప్రాధాన్యత గుర్తించాలని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని అన్నారు. గుమ్మలక్ష్మీపురం చింతలగూడ పాఠశాల, మూలిగూడ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామల సింహాచలం, బేత కుమార్ స్వామి, మేనేజర్ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రాన్ని హెచ్ ఎం స్వయంగా వేసి విద్యార్థుల తో కూడా చిత్రాన్ని గీయించారు.

సాలూరు: బాలల హక్కుల పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టౌన్ ఎస్ఐ వి.పాపారావు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో బాలల వారోత్సవాలలో భాగంగా నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన యునిసెఫ్-సర్ఫ్ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల బాలికలకు నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.వేణుగోపాలరావు, సిడబ్ల్యుసి సభ్యులు పి.చిట్టిబాబు, ఎఎస్ఐ వలీ పాల్గొన్నారు.

పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో స్ఫూర్తి మహిళా సంఘం ఆధ్వర్యాన బాలల దినోత్సవం నిర్వహించారు. అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఒ బి.సత్యవతి, టౌన్ ఎస్ఐ నారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్ఫూర్తి మహిళా సంఘం అధ్యక్షులు బి.రాధ పిల్లలకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు వేసిన వివిధ దేశ నాయకుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

మండలంలోని కొత్తవలస పంచాయతీ పరిధిలో దాగరవలసలో చైల్డ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బాలల దినోత్సవం వేడుకలు జరిగాయి. పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి నెమలి పిట్ట కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

కురుపాం : మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం జరిగింది. తొలుత బాలల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి శెట్టి పద్మావతి పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: యూత్ ఎంపవరుమెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగూడ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుంబురుక దీనమయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో యూత్ ఎంపవర్‌మెంట్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి ఎస్‌కె గౌస్, ఇరిడి సర్పంచ్ వాసుదేవరావు, నాయకులు వెంకటరావు, పాఠశాల వార్డెన్ గంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని కురుకుట్టి గిరిజన బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ సుగుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, అంగన్వాడీలు తిరుపత మ్మ, రాజమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐసిడిఎస్ పీడీ


సాలూరులో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సిడిపిఒ


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎస్ఐ

పేదలకు వస్త్ర దానం

ప్రజాశక్తి - బలిజిపేట

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల 1990-91, 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పేదలకు బట్టలు, అన్నదానం చేశారు. బలిజిపేట ,నారాయణపురం, తుమరాడ, చిలకలపల్లి, వెంగాపురం, పలగర గ్రామాల నుంచి పేదలను ఎంపిక చేసి స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జెడ్‌పిటిసి సభ్యులు ఎ.రవికుమార్, వైస్ ఎంపిపి వి.సాయిరాం, సర్పంచ్ రాగ లత, ఎస్ఐ ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. వారికి విద్యనేర్పే గురువులను ఘనంగా సన్మానించారు. ఆర్థికపరమైన ఇబ్బందులుపడుతున్న తమ తోటి స్నేహితులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వడం నిదర్శనమని కొనియాడారు. అలాగే ప్రజల దాహార్తి తీర్చేందుకు వెయ్యి లీటర్ల మజ్జిగ ప్రతి శుక్రవారం ప్రజలకు అందజేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సత్యవరపు మహేశ్వర రావు ఫకీర్‌నాయుడు, లీలా మాధవ్ అశోక్, కిరణ్ కుమార్, చిప్పాడ శ్రీనివాసరావు, నాగరాజు, మజ్జి శంకర్రావు రావు, రామయ్య, రాజేశ్వరి ,తోటగౌరి, పొట్ట శ్రీను, శెట్టి సింహాచలం జగదీష్, నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఎన్‌సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించాల్సిన బకాయి రూ.3.87కోట్లు తక్షణమే తహశీల్దార్, ఎసిసి జాయింట్ అకౌంట్ నుంచి రైతుల అకౌంట్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎన్‌సిఎస్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపించాలని, సంకేలి షుగర్ ఫ్యాక్టరీకి 2022 -23 సీజన్ చెరుకును ఎన్‌సిఎస్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కటింగ్ ఆర్డర్ ఇచ్చి ప్రభుత్వం మద్దతు ధర టన్నుకు రూ.3050 కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆశ్రమ పాఠశాలకు రోడ్డు ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్ : ఆశ్రమ పాఠశాలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి, గిరిజన సంఘం ,నాయకులు హిమరిక లక్ష్మణం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రెడ్డి శివున్నాయుడు, రైతు సంఘం నాయకులు మరడాన శివున్నాయుడు మాట్లాడుతూ కొమరాడ మండలం కూనేరు రామభద్రపురం నుండి ఉలిపిరి బాలికల ఆశ్రమ పాఠశాలకు, కొమరాడ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న బాలుర ఆశ్రమ పాఠశాల గాను వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాలకు నిత్యావసర వస్తువులు రావాలంటే వర్షాకాలంలో నానా తంటాలు పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఐటిడిఎ అధికారులు స్పందించి ఈ ఆశ్రమ పాఠశాలలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.


కలెక్టరేట్ వద్ద సిహెచ్‌డబ్ల్యుఒలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఇందిర

సమస్యలు పరిష్కరించాలి

ఐటిడిఎ వద్ద సిహెచ్‌డబ్ల్యుల ఆందోళన

పదిరోజుల్లో పరిష్కరిస్తాం : పిఒ

ప్రజాశక్తి - కలెక్టరేట్

దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు సోమవారం స్థానిక ఐటిడిఎ వద్ద సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేశారు. తొలుత ఐటిడిఎ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీగా వెళ్లి గ్రీవెన్స్‌లో ఉన్న ఐటిడిఎ పిఒ విష్ణుచరణ్‌కు వినతిని అందజేశారు. దీనికి ఆయన స్పందిస్తూ పదిరోజుల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిహెచ్‌డబ్ల్యు నాయకులు అమల ,లక్ష్మీ, బేబి మాట్లాడుతూ మక్కువ, సాలూరు, పాచిపెంట, పార్వతీపురం, కొమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి , గుమ్మలక్ష్మీపురం మండలాల్లో పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న తమకు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. 2017-18 వరకు సుమారు 21 నెలకు సంబంధించి వేతన బకాయిలు చెల్లించాలని, యూనిఫాం, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా గుర్తించాలని, పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరామన్నారు. బకాయి వేతనాలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌డబ్ల్యులు మంగమ్మ, సత్యవతి, పార్వతి, లలిత, సుభద్ర, గౌరమ్మ, పార్వతి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు జి.వెంకటరమణ, వి.ఇందిర, నాయకులు కొల్లి సాంబమూర్తి, వివిధ మండలాలకు చెందిన కమ్యూనిటీ వర్కర్లు పాల్గొన్నారు.

గిరిజనులకు కోడిపిల్లలు పంపిణీ

ప్రజాశక్తి - సాలూరురూరల్

మండలంలోని కురుకుట్టి, మెట్టవలస, రేగాపువలసలోని గిరిజనులకు కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా కోడిపిల్లలను రస్తా కుంటుబాయి కురుపాం కో ఆర్డినేటర్ డాక్టర్ టిఎస్‌ఎస్‌కె పాత్రో ఆధ్వర్యంలో అందజేశారు. సుమారు 80మంది రైతులకు 350నాటు కోళ్లను, తార్పాన్లు, స్ప్రేయర్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే గిరిజన మహిళా రైతులు నాటు కోళ్ల వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 50 వేల వరకు ఆదాయం వస్తుందన్నారు. వీటికి వ్యాధులు రాకుండా జాగ్రత్తగా పెంచుకోవాలని, వ్యవసాయ పనులను పవర్‌స్ప్రేయరుల ఉపయోగ పడతాయని అన్నారు. కార్యక్రమంలో దీక్షా మహిళా సొసైటీ సిఇఒ పత్తిగుల్ల శాంతి, భీమారావు, రైతులు పాల్గొన్నారు

టిడిపి కార్యకర్తను పరామర్శించిన 'గుమ్మడి'

ప్రజాశక్తి - మక్కువ

మండలంలోని పనసభద్రలో టిడిపి గిరిజన సీనియర్ నాయకుడు కొండగొర్రి అప్పారావును టిడిపి గుమ్మడి సంధ్యారాణి పరామర్శించారు. ఇటీవలే ప్రమాదం బారిన పడి ఆపరేషన్ జరిగి ఇంటికి వచ్చి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మక్కువ మండల టిడిపి అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు, ప్రధాన కార్యదర్శి గౌరీ బొంగు వాసుదేవరావు, డాక్టర్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం దుగ్గేరులో జరిగిన కార్తీక వన మహోత్సవంలో కూడా పాల్గొన్నారు.


కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బకాయి మెస్ బిల్లులు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కలెక్టరేట్

గిరిజన సంక్షేమ వసతి గృహాల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.పండు, పి.రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన విద్యార్థులు సంక్షేమ వసతి గృహాల్లో అనేక రకాల సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మెస్ బిల్లులు బకాయిలు నిలిచిపోవడంతో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయడానికి హాస్టల్ వార్డెన్లు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, దీనివల్ల విద్యార్థులు కూడా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే గ్యాస్ సమస్యలు పరిష్కారం చేయాలని, పెరిగిన ధరలు కనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలని, కాస్మెటిక్స్ చార్జీలు ప్రతి నెలా నేరుగా విద్యార్థుల చేతికి ఇవ్వాలని, గిరిజన బాలురు, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు అదనపు భవనాలు ఏర్పాటు చేయాలని, జిల్లాలో సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, సాలూరు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, గుమ్మలక్ష్మీపురం పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో నిలిచిపోయిన డ్రైనింగ్ హాల్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ పనులు పూర్తి చేయాలని, ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వాచ్మెన్, వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, ఆశ్రమ, ఇంటర్, డిగ్రీ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తులో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కరరావు, సిహెచ్.సింహాచలం, ఎం.ఉదయ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు నివారణపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - కలెక్టర్

కుష్టు వ్యాధి నివారణపై ఈనెల 15 నుంచి డిసెంబరు 5 వరకూ ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్టు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథ రావు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం సర్వే నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. సర్వేలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎం, పురుష వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదించాలని వివరించారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కుష్టు వ్యాధి చర్మం అసలు రంగు కంటే ముదురు లేదా లేత రంగులో ఉండే మచ్చల ద్వారా గుర్తిస్తారన్నారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి చర్మ లేదా నరాల బయాప్సీ చేసి వ్యాధిని నిర్ధారించవచ్చని పేర్కొన్నారు. వ్యాధిని అదుపుచేయుటకు ఎండిటి మందులను ఆరోగ్య కార్యకర్తలు ఉచితంగా పంపిణీ చేస్తారని, వాటిని వాడవచ్చని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి ధవళ భాస్కరరావు., డా.వినోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


వాహనదారులతో మాట్లాడుతున్న డిఎస్‌పి సుభాష్

వెంకంపేట కూడలిలో వాహన తనిఖీలు

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మండలంలోని వెంకంపేట చెక్‌పోస్టు వద్ద డిఎస్‌పి ఎ.సుభాష్ వాహనాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనచోదకులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. లైసెన్సులతోపాటు వాహనానికి అనుమతి పత్రాలు ఉండాలన్నారు. నాటుసారా, గంజాయి తదితర మత్తుపదార్థాలు తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి - సీతానగరం

పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని ఎంపిడిఒ బి.కృష్ణ మహేష్‌రెడ్డి అన్నారు మండలంలోని ఆర్.వెంకంపేటలో అంగన్వాడీ కేంద్రాలను, ఎస్ డబ్ల్యు సి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. రక్తహీనత లేకుంటే ఆరోగ్యంపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త సంపద ద్వారా ఆదాయాన్ని పెంచాలని, దీని నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు అనంతరం సచివాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.వర్మ, పంచాయతీ కార్యదర్శి. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్ డబ్ల్యు సి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఒ

పాలకొండ రూరల్ : మండలంలోని గోపాలపురం సచివాలయాన్ని ఎంపిడిఒ డొంక త్రినాధులు సోమవారం సందర్శించారు. సిబ్బంది హాజరుతో పాటు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. వాలంటీర్లను సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలన్నారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌బికె భవనాలు, హెల్త్ క్లినిక్ భవన పనులను పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కురుపాం

మూలుగూడ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం గుమ్మలక్ష్మీపురం నుంచి కురుపాం వస్తున్న కారు పొడి పంచాయితీలో గల బూర్జమాను గూడ గ్రామానికి చెందిన సోమయ్య (48) తన కుమార్తెతో ఇంటికి వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనలో సోమయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సిహెచ్‌సిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.


సంఘటనా స్థలం వద్ద గాయపడ్డ సోమయ్య